ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *
ఆంధ్రభూమి
ఎడిటర్: గోరాశాస్త్రి
సంపుటి 11 : సంచిక 112 * సికిందరాబాద్ 23—1—1971 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

బర్త్‌డే అండ్ వెడ్డింగ్ కేక్స్ స్పెషలిస్ట్స్
KARACHI BAKERY
మోజంజాహీ మార్కెట్, సిండికేట్ బ్యాంక్ ఎదురుగా, హైదరాబాద్, ఫోన్: 48602
(KHAN & SONS)

పంపులు, మోటార్లు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదించబడినది
Sales Branch: Meenakshi Industries,
5-1-526/2, Hill Street, Ranigunj,
Secunderabad. Phone No. 72996.

జంటనగరాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులకు అధికారకాంగ్రెస్ మద్దతు

32 నియోజక వర్గాలకు పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటన

సిద్దిపేట, నెల్లూరు, కడపలలో కమ్యూనిస్టులను బలపరచే సూచన: వరంగల్ నంద్యాలసీట్లవిషయమైనిర్ణయంవాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22

వచ్చే మార్చినెల మొదటివారంలో లోక్‌సభకు జరగనున్న అర్థాంతర ఎన్నికలకై రాష్ట్రంలో 32 నియోజకవర్గాలకు తమ అభ్యర్థుల పేర్లను అధికార కాంగ్రెస్ నేడు ఇక్కడ ప్రకటించినది.

పార్టీ అభ్యర్థుల జాబితాను నేడిక్కడ పత్రికలకు జారీ చేస్తూ; హైదరాబాద్, సికిందరాబాద్, విశాఖపట్నం నియోజక వర్గాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులను తమపార్టి బలపరచగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

వరంగల్, నంద్యాల నియోజక వర్గాలకు అభ్యర్థులపేర్లను తర్వాత ప్రకటించగలమని ఆయనపేర్కొన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ వెంకటి వెంకటనుబ్బయ్య పోటీచేస్తున్నారు

సిద్దిపేట, నెల్లూరు కడప నియోజక వర్గాల విషయంలో తమ పార్టీ వైఖరిని ముఖ్యమంత్రి స్పష్టీకరించలేదు. అయితే ఈ మూడు నియోజకవర్గాలలో మితవాద కమ్యూనిస్టుపార్టి అభ్యర్థులను అధికార కాంగ్రెస్ బలపరచగలదని తెలుస్తున్నది.

అదేవిధంగా పూర్ణాపూర్ నియోజకవర్గ [illegible] పార్టిఅభ్యర్థికి మద్దతు [illegible] శ్రీ [illegible] నియోజక వర్గం నుండి పోటీ చేయగలరని తెలుస్తున్నది. శ్రీ ఎమ్. టి. రాజు తమ ఉద్యోగానికి రాజీనామా చేసే లాంఛనాలు పూర్తి కావలసి ఉన్నందున ఆ నియోజక వర్గం విషయం ప్రస్తుతానికి ప్రకటించలేదని తెలుస్తున్నది.

నేడు ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ఐదుగురు కేంద్ర మంత్రులు, ఇద్దరు రాష్ట్ర మంత్రులు, ఎనిమిదిమంది రద్దయిన లోక్‌సభ సభ్యులు, ఇద్దరు జిల్లా పరిషత్ అధ్యక్షులు, ముగ్గురు విధానసభ సభ్యులు, ఇద్దరు విధాన పరిషత్తు సభ్యులు ఉన్నారు.

నియోజక వర్గాలవారిగా అభ్యర్థులపేర్లు:

శ్రీకాకుళం - శ్రీ బి. రామగోపాలావు; పార్వతీపురం - బి. సత్యనారాయణ; బొబ్బిలి - కె నారాయణరావు (రద్దయిన లోక్‌సభ సభ్యుడు); అనకాపల్లి-ఎస్.ఆర్. ఎన్ అప్పలనాయుడు (రాష్ట్ర మత్స్యపరిశ్రమ, దేవులశాఖ మంత్రి; భద్రాచలం-శ్రీమతి బి కె రాధాబాయి (రద్దయిన లోక్‌సభ సభ్యురాలు): రాజమండ్రి - శ్రీ ఎస్ బి పి.పట్టాభిరామారావు(విధానపరిషత్తు సభ్యుడు); అమలాపురం - శ్రీ బి. ఎస్. మూర్తి (కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి) కాకినాడ- శ్రీ ఎమ్. ఎస్. సంజీవరావు (విధానసభ సభ్యుడు); ఏలూరు- శ్రీ కె నూర్బనారాయణ; గుడివాడ- శ్రీ అంకిరీడు (రద్దయిన లోక్‌సభ సభ్యుడు); విజయవాడ- డాక్టర్ కె ఎల్ రావు (కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి); మచిలీపట్నం- శ్రీ మేయారి నాగేశ్వరరావు [illegible] (కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి); నర్సరావుపేట- శ్రీ మద్ది సుదర్శనం (రద్దయిన లోక్‌సభసభ్యుడు); ఒంగోలు—శ్రీవి.ఎ ప్రసాదరావు (రాష్ట్ర వాణిజ్యశాఖమంత్రి); కావలి — శ్రీ పురి వెంకటరెడ్డి (విధాన సభ సభ్యుడు); చిత్తూరు-శ్రీపి.నరసింహారెడ్డి (విధాన పరిషత్తు సభ్యుడు); తిరుపతి-శ్రీటి.బాలకృష్ణ రాజమ్‌పేట— శ్రీపి పార్థసారథి (కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల ఉపమంత్రి; కర్నూలు — శ్రీ కె కోదండరామరెడ్డి; అనంతపురం-శ్రీపి ఆంథోనిరెడ్డి(రద్దయిన లోక్‌సభ సభ్యుడు); హిందూపూర్- శ్రీ పి. బయ్యపరెడ్డి; నాగర్ కర్నూల-శ్రీ పి. మహేంద్రనాథ్ (విధాన సభ సభ్యుడు) మహబూబ్‌నగర్ - శ్రీ డి. కె. సత్యారెడ్డి, మెదక్ - పి. నరసింహా రెడ్డి (మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు) నిజామాబాద్-శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి; ఆదిలాబాద్ - శ్రీ పి గంగారెడ్డి (రద్దయిన లోక్ సభ సభ్యుడు), ఖమ్మం - శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (రద్దయిన లోక్ సభ సభ్యురాలు): మిర్యాలగూడ - శ్రీ జి. ఎస్. రెడ్డి (రద్దయిన లోక్‌సభ సభ్యుడు); పెద్దపల్లి-శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ (కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ ఉపమంత్రి); కరీంనగర్-శ్రీ వి. జగపతిరావు; నల్లగొండ-శ్రీ వి. నరసింహారెడ్డి.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సిక్రి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 22 (పి.టి.ఐ)

భారత ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ జె.సి. షా స్థానే శ్రీ ఎస్ ఎమ్. సిక్రి నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేసారు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి శ్రీ సిక్రికి పదవీ స్వీకార ప్రమాణం చేయించారు

రాష్ట్రపతి భవనంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి, పదవి విరమణ చేసిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ జె.సి. షా సుప్రీమ్‌కోర్టు ఇతర న్యాయమూర్తులు, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు, ప్రముఖ న్యాయవాదులు హాజరయ్యారు.

ఫ్రెంచి సైనిక విమానం కూలిపోగా 21 మంది దుర్మరణం

[illegible] జనవరి 22 (రాయిటర్)

ఫ్రెంచి సైనిక విమానం నిన్న సెంట్రల్ ప్రావిన్స్ [illegible] ఇద్దరు [illegible] సోదాగల సైనికవాహనంలో 21 మంది మరణించారని రక్షణ మంత్రి త్వరాశాఖ ప్రకటించినది.

నేడు మళ్ళీ మంత్రివర్గ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22

రాష్ట్రమంత్రివర్గం రేపు మళ్ళీసమావేశమవుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలిపారు.

రాసున్న రెండు నెలలలో పగుపంతుల అభివృద్ధికి తక్షణ కార్యక్రమం

విదేశవాణిజ్య మంత్రి మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 22 (యు.ఎన్ ఐ)

వర్తమాన ఆర్థిక సంవత్సరపు మిగతా రెండు నెలలో విదేశాలకు ఎగుమతులను పెంచడానికి విదేశ వాణిజ్యమంత్రి ఎల్.ఎన్ మిశ్రా తక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రకటించారు

వాణిజ్య వ్యవహారాలబోర్డు ఐదవ సమావేశాన్ని ప్రారంభించుతూ శ్రీ మిశ్రా ప్రమాణాలను తెలిపారు ప్రభుత్వ వాణిజ్య కార్యక్రమాన్ని సమీక్షించడం పరుస్తుందని ఆయన అన్నారు

అక్టోబరునెలనుండిఎగుమతులుక్రమంగా పెరుగుతున్నాయని నవంబర్ నెలలోఎగుమతులు 88 కోట్ల వడిలపల పెరిగాయని మిశ్రా తెలిపారు. ఎగుమతులను ఏడు శాతం పెచ్చించాలనేలక్ష్యాన్ని సాధించడానికి ఉత్పత్తిని గరిష్ఠ స్థాయిలో కొనసాగించడానికి ఎగుమతిదారులు నడుకులను అభివృద్ధిచేయడం ప్రాధాన్యం కలిగిస్తామని ఆయన సూచించారు

సరుకులను అచ్చివచ్చుకొనేపద్ధతి మీద ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా మిశ్రా తెలిపారు. పెట్టుబడి వస్తువులను తమ దిగుమతి అవసరాలను చేర్చడానికిసరుకులను ఇచ్చి పుచ్చుకోదలస్తున్నాయని ఆయనఅన్నారు.

భారతదేశం వివిధరకాల యంత్రసామగ్రిని ఉత్పత్తి చేస్తున్నందున మన దానిని పరిశ్రమశేషాలకు సరఫరాచేసి ఆ దేశాల ఉత్పత్తులనుతప్పించుకొనవచ్చుననివిదేశాలలో కాంట్రాక్టు పనులను కూడా దేవట్టవచ్చని అవిధంగా విదేశీమారకద్రవ్యాన్ని సంపాదించవచ్చని మంత్రి అన్నారు. విదేశాలనుండి స్టెయిన్‌లెస్‌స్టీల్‌నుతెప్పించుకొని స్టెయిన్‌లెస్‌స్టీల్ సామగ్రిని ఉత్పత్తి చేసి ఎగుమతి చేయవచ్చని కూడా మిశ్రా వివరించారు

పూనా లేక్ జాల్‌గాంవ్ నుండిఫెర్నాండెజ్ పోటీ చెయ్యాలని సూచన

బొంబాయి, జనవరి 22 (పి. టి ఐ)

దక్షిణ బొంబాయి నియోజక వర్గం నుండి పోటి చెయనున్నట్లు ప్రకటించిన సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండేజ్‌ను పూనా నగరం నుండి గానీ, జాల్‌గాంవ్ నియోజకవర్గం నుండిగానీపోటిచెయవలసినదిగా ప్రతిపక్ష కాంగ్రెస్ మహారాష్ట్రవి.సి.సి.నేడుకోరినది

లోక్‌సభ ఎన్నికల తర్వాతనే మిగతా ఉప-ఎన్నికలు

న్యూఢిల్లీ, జనవరి 22 (యు. ఏస్. ఐ.)

దేశంలోని వివిధ విధాన సభలకు జరగవలసి ఉన్న ఉపఎన్నికలన్నింటినీ లోక్‌సభ ఎన్నికల అనంతరమే జేవట్టాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించినది.

సత్యనారాయణ సిన్హాకు మధ్యప్రదేశ్ గవర్నర్ పదవి

న్యూఢిల్లీ, జనవరి 22 (యు.ఎన్ ఐ.)

శ్రీ కె.సి. రెడ్డి స్థానే మధ్యప్రదేశ్ గవర్నర్‌గా సమాచారశాఖమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాను నియమించారు

మార్చి మొదటివారంలో శ్రీ సత్యనారాయణ సిన్హా తమ నూతన పదవీ బాధ్యతలను స్వీకరించగలరని భావిస్తున్నట్టు రాష్ట్రపతి భవనంనుండి వెలువడిన ప్రకటనలో పేర్కొన్నారు

1949లో శ్రీ సిన్హాను పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రిగా నియమించారు 1962లో ఆ శాఖ పూర్తి బాధ్యతలను ఆయనకే అప్పగించారు 1964లో ఆయనకు కేబినెట్ హోదా లభించినది.

1966లో కొద్ది కాలం ఆయన లోక్‌సభ వాయకుడుగా కూడా వ్యవహరించారు.

1967 ఎన్నికల అనంతరం పోతిపోలియాలేని మంత్రిగా ఆయనను నియమించారు: అదే సంవత్సరం నవంబరులో ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ శాఖ మంత్రి అయినారు 1969 ఫిబ్రవరిలో కమ్యూనికేషన్లు, సమాచార, ప్రసార శాఖ మంత్రిగా శ్రీ సత్యనారాయణసిన్హాను నియమించారు.

వనమాలీపట్నాయక్, మరో ఆరుగురు అధికార కాంగ్రెస్‌లో చేరిక

భువనేశ్వర్, జనవరి 22 (పి.టి ఐ)

ఒరిస్సా జన కాంగ్రెస్ స్థాపకులలో ఒకరు మాజీమంత్రి అయిన వనమాలీ పట్నాయక్ మరొక ఆరుగురు జన కాంగ్రెస్ శాసనసభ్యులు నేడు తమ పార్టికి రాజీనామాఇచ్చి అధికార కాంగ్రెస్‌లో చేరారు

జనకాంగ్రెస్ వాయకుడు డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ నిన్ననే అధికారకాంగ్రెస్‌లో చేరినట్టు ప్రకటించారు

అధికార కాంగ్రెస్‌లోమిగతా ఆరుగురు శాసనసభ్యులు, ప్రవల్ల చంద్రమహాపాత్ర, వీరవిక్రమాదిత్యసింగ్ బారిహా కుముద్ చంద్రసింగ్, మురళీధర్ కనుంగో, నవ మననాయక్, కుమార్ చంద్రబెహరా.

కాంగ్రెస్ రెండుగా ఏర్పడిన తర్వాత రాజకీయవర్గాలలో ప్రారంభమైన చీలికలు జనకాంగ్రెస్‌లోని అభ్యుదయవర్గాలు అధికార కాంగ్రెస్‌లో చేరడంతో పూర్తి అవుతున్నాయని వనమాలీ పట్నాయక్ ప్రకటించారు.

11 స్థానాలకు ప్రజా సమితి అభ్యర్థుల జాబితా ప్రకటన

హైదరాబాద్ జనవరి 22 (యు ఎస్ ఐ)

అర్థాంతర ఎన్నికలజరగనున్న తెలంగాణా ప్రాంతంలోని 11 స్థానాలకు తెలంగాణా ప్రజాసమితి నేటి రాత్రి అభ్యర్థుల పేర్లను ప్రకటించింది

ఖమ్మం: ఆర్. సురేందర్ రెడ్డి
మెదక్: మల్లికార్జున్
సిద్దిపేట: జి వెంకటస్వామి
నల్లగొండ: కె రామకృష్ణారెడ్డి
మిర్యాలగూడా: జితేంద్రరెడ్డి
మహబూబ్‌నగర్: జి. రామేశ్వరరావు.
నాగర్‌కర్నూల్: ఎమ్. భీష్మదేవ్
కరీంనగర్: ఎమ్. సత్యనారాయణ రావు.
పెద్దపల్లి: వి. తులసిరామ్
ఆదిలాబాద్: కె కిషన్‌రావు.
నిజామాబాద్: కె. అనంతరెడ్డి.

హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నియోజక వర్గాలకు అభ్యర్థుల పేర్లను తర్వాత ప్రకటిస్తారు

ఇంతకుముందు వరంగల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినది ఆర్ సురేంద్ర రెడ్డి ఈసారి ఖమ్మం నుండి పోటి చేస్తున్నారు ఖమ్మం నియోజక వర్గంలో అధికార కాంగ్రెస్ పక్షాన ప్రజాసమితి అభ్యర్థి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ పోటి చేస్తున్నారు.

బలరామ్‌పూర్ నుండి వాజ్‌పేయి పోటి

లక్నో జనవరి 22 (యు ఎస్ ఐ)

లోక్‌సభ 21 స్థానాలకు జనసంఘ్ ఉత్తరప్రదేశ్‌శాఖ నేడు అభ్యర్థులను ప్రకటించినది.

ప్రకటించిన జాబితాలో పార్టి అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారి వాజ్‌పేయి పేరు కూడా ఉన్నది

ఆయన గత ఎన్నికలలో పోటిచేసి గెలిచిన బలరామ్‌పూర్ నియోజకవర్గం నుండి తిరిగి పోటి చేస్తున్నారు.

రాజ్‌కోట్ నుండే మసానీ పోటి

[illegible] నియోజకవర్గం నుండే ఈ సారి కూడా మసానీ పోటి చేస్తారని స్వతంత్ర పార్టి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్. సి. కూపర్ నేడు ఇక్కడ ప్రకటించారు.

మలేసియా గెరిల్లాలకూ సైనికులకూ ఘర్షణ

కాలింగ్ (మలేసియా)జనవరి 22 (ఎ పి)

ఇండోనీషియా సరిహద్దులలో కమ్యూనిస్టు గెరిల్లాలు నిన్న మాటువేసి ఆరుగురు మలేసియా భద్రతాదళాధికారులను చంపివేసారని నేడు ఇక్కడకు సమాచారం అందినది.

అనంతపురం నుండి సంజీవరెడ్డి పోటిచేసే సూచన

అనంతపురం, జనవరి 22 (పి.టి ఐ)

అనంతపురం నియోజకవర్గం నుండి లోక్‌సభకు శ్రీ నీలం సంజీవరెడ్డి పోటి చేయడం దాదాపు ఖాయమని ప్రతిపక్ష కాంగ్రెస్ జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ వి. చిదంబర్‌రెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

హిందూపూర్ నియోజక వర్గంనుండి పార్టి అభ్యర్థిగా శ్రీ వి రవీంద్రరెడ్డి పోటి చేస్తారని ఆయన అన్నారు

ఉద్దంపూర్ నుండి కరన్‌సింగ్ పోటి

జమ్మూ, జనవరి 22 (పి.టి.ఐ)

ఉద్దంపూర్ - డోడా నియోజక వర్గం నుండి లోక్‌సభకు పోటి చేయనున్నట్టు కేంద్ర మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు

1967లో కూడా ఆయన అదే నియోజక వర్గం నుండి ఎన్నికైనారు

మార్చి నాలుగవ తేదిన జమ్మూ కాశ్మీర్‌లో పోలింగ్ జరుగుతుంది.

ఈశాన్య బొంబాయి నుండి పోటి కరియప్ప సమ్మతి

బొంబాయి జనవరి 22 (యు ఎస్. ఐ)

జనరల్ కె ఎమ్. కరియప్ప ఈశాన్య బొంబాయినుండి పోటిచేయడానికి అంగీకరించినట్లు శివసేన నాయకుడు శ్రీ బాల్ ఠాకరే నేడిక్కడ తెలిపారు.

శ్రీ కరియప్ప ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటి చేసారు ఆయనను ప్రతిపక్ష కాంగ్రెస్, స్వతంత్ర శివసేనలు బలపరుస్తున్నాయి

అయితే జనసంఘ్ ఈ అభ్యర్థిత్వాన్ని బలపరచడంలేదు సరికదా పార్టీవజాన అభ్యర్థిని పోటికి పెట్టడానికికూడా నిర్ణయించారు.

జాతిపిచ్చక్షణ విధానాలకు తొడ్పడదనికామన్‌వెల్త్ దేశాల అంగీకారం

సింగపూర్ జనవరి 22 (ఎ పి.)

జాతి వివక్షత దుష్టమైన విధానమని దానికి దోహదాన్ని ఇచ్చే సహాయాన్ని జాతి వివక్షతను పాటించే దేశాలకు ఇవ్వరాదని 31 కామన్‌వెల్త్ దేశాల శిఖరాగ్ర సమావేశం నిర్ణయించింది

తొమ్మిదిరోజులపాటు జరిగిన ఈ సభలు జాతి వివక్షతను ప్రమాదకరమైన వ్యాధిగా వర్ణించాయి ప్రపంచ మానవాళి అభ్యుదయానికి ప్రగతికి జాతివివక్షత ప్రధానమైన అడ్డంకి అని దీనిని నిర్మూలించాలని ఈ రాజ్యాలు దీక్షపూనాయి

కామన్వెల్తు దేశాల సమావేశంప్రారంభదినం నాడే జాతి విద్వేషాన్ని, వివక్షతను నిరసించే ఈ ప్రకటనను జాంబియా ప్రతినిధి ప్రతిపాదించారు. ఆప్రకటన జాతి వివక్షతను పాటించే దేశాలకుసహాయాన్ని ఇవ్వరాదని కోరుతున్నది ఆ ప్రకటనను ఈ రోజు సమావేశంలో సవరించారు తాము ఇచ్చే సహాయం జాతి వివక్షతను బలపరచడానికి తోడ్పడుతుందని ఏ కామన్‌వెల్తు దేశమైనా తలచే వక్షంలో అట్టి సహాయాన్ని ఆదేశం జాతివివక్షతను పాటించే రాజ్యానికి ఇవ్వకూడదని ఈ సవరణ ప్రతిపాదించుతున్నది

జాంబియా ప్రతిపాదన సవరించని రూపంలో తాము తమ విధానాలను యదేచ్ఛగా రూపొందించుకొనడానికి అవరోధంగా ఉన్నదని బిటన్ అభ్యంతరాన్ని తెలుపడంవల్ల పైవిధంగా సవరించడమైంది జాంబియా చేసిన అసలు ప్రతిపాదనవల్ల దక్షిణాఫ్రికాకు బ్రిటన్ ఆయుధాలను విక్రయించకుండా నైతికమైన ఒత్తిడిని తెచ్చేదిగా ఉన్నది.

జాంబియా ముసాయిదా ప్రకటనకు ఆరుదేశాలు మార్పులు చేర్పులను ప్రతిపాదించాయి తుదకు కెనడా ప్రతిపాదన కామన్‌వెల్త్ 31 దేశాల ప్రతినిధులకు ఆమోదయోగ్యమైంది. 696 పదములోకల జాంబియా ప్రకటనలో ఐదు సూత్రాలు ఉన్నాయి.

మానవజాతి రక్షణకు అభివృద్ధికి శాంతియుత పరిస్థితులు అవసరమని విశ్వసించడం, వ్యక్తి స్వేచ్ఛ జాతి, రంగు, రాజకీయ వివక్షతలు లేకుండా అందరికి సమాన హక్కులు, జాతి విద్వేషం ప్రమాదకరమైన పరిణామాలకు దారి తీస్తుందని గుర్తించడం, పరస్పర తత్వాన్ని ఒక జాతి మరొక జాతి అణచడాన్ని వ్యతిరేకించడం న్యాయాన్ని సహనశీలతాన్ని అభివృద్ధి పరచడానికి యుద్ధాల నిర్మూలనకు అంతర్జాతీయ సహకారం అవసరమని విశ్వసించడం.

నేటితో కామన్‌వెల్తు శిఖరాగ్ర సమావేశం సమాప్తమైంది.

ఈ సమావేశంలో హిందూ మహాసముద్ర భద్రతకై ఎనిమిదిదేశాల కమిటీని ఏర్పరచారు. హిందూమహాసముద్రంలో అగ్రరాజ్యాల స్వేచ్ఛ రాజకీయాలను జొనిపివంచరాదని ఈ సమావేశం కోరింది, ముమ్మందు కామన్‌వెల్తు సమావేశాలలో ఉపన్యాసాల పాలును తగ్గించాలని తక్షణ సమస్యలపై నిర్మాణాత్మకి నిర్ణయాలను తీసుకొనాలని భారత ప్రతినిధి రామ్‌నివాస్ మిర్దా సూచించారు.

ఎన్నికల ఏర్పాట్లలో ఆంధ్ర, మరికొన్ని రాష్ట్రాలకు కేంద్రం నుండి సహాయం

న్యూఢిల్లీ, జనవరి 22 (యు.ఎన్.ఐ)

అర్థాంతర ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి గాను అస్సాం, బీహార్, ఒరిస్సా, పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుండి పశ్చిమబెంగాల్‌కు అదనంగా పోలీసు బలగాలను పంపిస్తారు.

వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ గోవింద నారాయణ్ అధ్వరంలో నేడు సమావేశమై ఈ నిర్ణయం చేశారు,

మిగతా రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాలలో ఉన్న పోలీసు బలగం, ప్రశాంతంగా పోలింగు జరగడానికి సరిపోగలదని ప్రధాన కార్యదర్శులు విశ్వాసం ప్రకటించారు

కేంద్రపాలిత రాష్ట్రాలైన పాండిచెరి, త్రిపుర, మణిపూర్, దాద్రానాగర్‌హవేలీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మాత్రం స్వల్పమైన సహాయం కావాలని కోరాయి. కేంద్రం ఈ రాష్ట్రాలకు సహాయం అందించడానికి సిద్ధపడినది.

బెంగాలులో ఎన్నికల నిర్వహణకు 1,30,000 మంది పోలీసులు అవసరం కాగలరని అంచనా ఆ రాష్ట్రంలో ఇప్పుడు 64000 మంది పోలీసులే ఉన్నారు. మిగతా వారిని ప్రక్క రాష్ట్రాల వారు సరఫరా చేస్తారు.

ప్రధాని [illegible] దగ్గం చేయడానికి ఏర్పాటు కాలయత్నం

గోరఖ్‌పూర్ జనవరి 22 (యు ఎస్.ఐ)

ఉత్తరప్రదేశ్ విధాన సభకు జరుగుతున్న ఉప ఎన్నికి సందర్భంగా గోరఖ్‌పూర్ సమీపంలోగల మణిరామ్ గ్రామంలో ఒక బహిరంగ సభలో ప్రసంగించడానికి నేడు వచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

శ్రీమతి గాంధీ ఈ గ్రామంలోనికిప్రవేశించగానే, ఎస్.ఎస్ వి బి కె డి జనసంఘ్ హిందూమహాసభ పార్టీల కార్యకర్తలు పార్టి జండాలతో ఎదురువెళ్ళి "ఇందిర వెనక్కిపో" అంటూ నినాదాలు చేసారు

ఈ నియోజక వర్గం నుండి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ పోటి చెస్తున్నారు. ఆయన ప్రత్యర్థిగా అధికార కాంగ్రెస్ పక్షాన శ్రీ రామకృష్ణ ద్వివేది పోటి చేస్తున్నారు.

గోరఖ్‌పూర్ నుండి ఈ గ్రామానికి శ్రీమతి గాంధీ బయలుదేరగానే ఆ జీపు వెనకాలే జనసంఘం కార్యకర్తలు జండాలు ధరించి కూర్చున్న జీపు కూడా బయలు దేరినది

ఇక్కడి ఎరువుల ఫ్యాక్టరీ ఆవరణలో శ్రీమతి గాంధీ ఒక సమావేశంలో ప్రసంగించవలసి ఉండగా ఆమె అక్కడికి చేరుకునేదాకా జనసంఘ కార్యకర్తలగల జీపు వెంబడించినది

ఈఫ్యాక్టరీ ప్రాంతంలో నల్ల జండాలు ధరించిన శ్రీ టి. ఎన్. సింగ్ అనుయాయులుగల జీపు ఆమెకు ఎదురుగా వచ్చినది

తనను చంపడానికి తన రాజకీయ ప్రత్యర్థులు ప్రయత్నం చేస్తున్నారనీ, తనను వారు చంపగలిగినప్పటికి తన విధానాలను వారు తుడముట్టించలేరని ఎన్నికల సభలో మాట్లాడుతూ శ్రీమతి గాంధీ అన్నారు.

భారత-టాంజానియాల మధ్య సాన్నిహిత్యం ఆవశ్యకత-ఢిల్లీలో నైరరీ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 22 (పి టి.ఐ.)

టాంజానియా భారతదేశాలమధ్య సన్నిహిత సహకార ఆవశ్యకత కలదని రాష్ట్రపతి వి వి గిరి టాంజానియా అధ్యక్షులు జూలియస్‌నైరరి నేడు పేర్కొన్నారు

భారతదేశాన్ని ఎనిమిది రోజులపాటు సందర్శించడానికి టాంజానియా అధ్యక్షులు నైరరి ఇక్కడికి వచ్చారు కామన్‌వెల్తు దేశాల ఏధాసుల సమావేశంలో పాల్గొని సింగిపూర్ నుండి ఇక్కడికి వచ్చిన నైరరికి రాష్ట్రపతి గిరి ఉపరాష్ట్రపతి జి. ఎస్ పాఠక్ స్వాగతం చెప్పారు

టాంజానియా అధ్యక్షులు నైరరికి సైనికదళ వట్టాలం గౌరవ వందనాన్ని సమర్పించింది. 21టుపాకులను పేల్చారు. టాంజానియా అధ్యక్షులు భారతదేశానికి రావడం ఇదే ప్రథమం

నైరరికి స్వాగతం చెప్పుతూ జాతి వివక్షత అనహనం, వలసతత్వానికి భారత దేశం వ్యతిరేకి అని, తమ ప్రజల సంక్షేమానికి భారత టాంజానియా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రెండూ సామ్యవాద సమాజాన్ని ఏర్పరచడానికి ప్రయత్నిస్తున్నాయని: ఉభయ దేశాల సంబంధాలను సన్నిహితపరచడానికి భారత దేశం పెనెండెంట్ నైరరి అభిప్రాయాలను తెలుసుకొనదలుస్తున్నదని రాష్ట్రపతి వి వి. గిరి అన్నారు.

రాష్ట్రపతి గిరి స్వాగత వచనాలకు టాంజానియా అధ్యక్షులు సమాధానమిస్తూ ఆర్థిక రంగంలోను ఇతర రంగాలలోను ఉభయదేశాల మధ్య మైత్రి పెరుగాలని కోరారు. భారత నాయకులతో ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన అంశాలను తాము చర్చించగలమని ఆయనఅన్నారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశం గడించిన అనుభవాలను తాము అలుసుకొనదలుస్తున్నామని నైరరి తెలిపారు

విమానాశ్రయంలో ఉరుగవలసిన స్వాగత లాంఛనాలు పూర్తి అయిన తర్వాత కేంద్ర మంత్రి మండలి సభ్యులను పౌర్వ ప్రతినిధులను నైరరికి పరిచయం చేశారు ఆ తర్వాత రాష్ట్రపతి భవనానికి వెళ్ళిపోయారు

రేపు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రెసిడెంట్ నైరరి సంప్రతించుతారు.

ఇథియోపియా విమానం సుడాన్‌కు మళ్ళింపు

ఖార్టుమ్ జనవరి 22 (ఎ.పి)

ఇథియోపియా విమానాన్ని నేడు తొంతమంది ఖార్టూమ్‌కు మరలించుకుని వచ్చారు

ఇథియోపియాలోని బాహర్‌దార్ నుండి గోండార్ వెళ్తుండగా పైలట్‌కు తుపాకి చూపి ఆ విమానాన్ని సుడాన్‌కు తీసుకు వచ్చారు దానిలో 20 మంది ప్రయాణికులూ, ముగ్గురు సిబ్బంది ఉన్నారు.

పంచాంగం

శనివారం, జనవరి 23

స్వస్తిశ్రీ చాంద్రమాన సాధారణనామ సంవత్సర పుష్య కృష్ణ ఏకాదశి మధ్యాహ్నం గం॥ 1-16 ని॥ల వరకు. తదుపరి ద్వాదశి జ్యేష్ఠ రాత్రి (తెల్లవారుఝామున) గం॥ 4-44 ని॥ల వరకు. తర్వాత మూల వర్జ్యం ఉదయం గం॥ 10-40 ని॥ల నుండి గం॥ 12-14 ని॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహవసతి యందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు, స్థాకులు, షేర్లు యథాతథముగా నుండును. నూనెలు, నూనెగింజలు, వ్రత్తి జనవనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం, 23 జనవరి 1971

రానున్న ఎన్నికలు: వోటర్లకు అగ్నిపరీక్ష -(13)

ఎన్నికల ప్రచార సమయంలో అన్ని పార్టీల నాయకులూ నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు పర్యటిస్తారు;- "జీపు" బాహనాలతో, అనుచర-సహచరులతో, "వంది మాగధు"ల ఫెళఫెళార్భటులతో, ప్రవేశించి దర్శనమిస్తారు;- వేదికలు సిద్ధంగా ఉంటాయి;- వాటిని అధిరోహించి, జలపాతం హోరువలె ఉపన్యసిస్తారు:- వారు ప్రబోధించాలి, జనం ఆలకించాలి:- ఎన్నిగ్రామాలు తిరిగితే అంత గొప్ప:- ఎన్ని ఉపన్యాసాలిస్తే అంత ఘనత:- జెండాల రెపరెపలు;- "పోస్టర్లు";- రాయీ రప్పా- చెట్టూ-పుట్టా, గోడలు, మేడలు,-సర్వత్రా పోస్టర్లను అంటిస్తారు.

నేటి వరకూ ప్రతవిధానం మారలేదు.

మార్చాలి:- ఎవరు మార్చాలనేది సమస్య;- ప్రతి పోటా జనం ఉంటారు;- వారిలో కొందరైనా చైతన్యవంతులుండితీరాలి;- తేలనడం హాస్యాస్పదం;- వాళ్లు నడము బిగించాలి;- ఐదు గురీపులకు సంఘటితపరచి, సభఏర్పాటు చేయాలి;- చలవపందిళ్లూ, తోరణాలూ, సాలంకృత వేదికలూ అనవసరం;- సామాన్యమైన అతిథి మర్యాద చాలును. నాయకులకు స్వాగతం పలికి,- ఇలా విన్నవించాలి;- "అయ్యా! సంవత్సరాల తరబడి తమరు ఉపన్యసిస్తే మేము ఆలకించాము;- విధానం పాతబడింది;- తమరు తూర్చొని సేద తీర్చుకోండి;- మేము ప్రశ్నలడుగుతాము;- మీరు సమాధానాలు చెప్పండి:- నూటి ప్రశ్నలకు జవాబులు కావాలి;- సిద్ధాంత శంఖారావం అక్కరలేదు;- మా బాధల, సమస్యల,- తంపోటు జీవితా వినండి;- దశబ్దాలు గడిచిపోయాయి;- ఐనా మా సమస్యలు అలాగే నిలిచిపోయాయి;- వ్యక్తిగతముగా మీరు ఏమీ చెయ్యలేరు;- మాకు తెలుసును;- మీరు పాలకవర్గంవారైతే, మీ పార్టీ అగ్రనాయకులు పాలసీలను నిర్ణయిస్తారు;- మీరు ప్రతిపక్షం వారైతే, అధికారంలో ఉన్నవారిని విమర్శిస్తూంటారు;- అంతే;- రెండు ప్రక్రియలనూ 28 సంవత్సరాలనుండి గమనిస్తున్నాము:- మధుర వచనాలను వింటున్నాము;- పెత్తందారుల దినదినాభివృద్ధిని చూసి ఆనందిస్తున్నాము;- ఐనా, మా సమస్యలు వినండి."

—ఆ విధంగా సంప్రదాయాన్ని తిరగవెయ్యాలి:- అభ్యర్థి రాజకీయ చరిత్రగురించి నిర్భయంగా ప్రశ్నలడగాలి.

నిజానికది ఉత్తరభాగం;- పూర్వభాగం రాబట్టవలసిన సమాధానాలున్నాయి;- ఉదాహరణకు:- (1) ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థి ఎంత ధనాన్ని ఖర్చుపెడుతున్నాడు?- జీపులు, కార్లు, ఎక్కడనుండి సేకరించాడు?- పెట్రోలు ఖర్చు ఎంత?- అన్ని పోస్టర్లు, కరపత్రాలు, నిజంగా అవసరమా? (2) తన ఆర్థిక స్థోమతను దాపరికం లేకుండా వివరించడానికి సిద్ధంగా ఉన్నాడా? లక్షలకొలదీ రూపాయిలు ఎక్కడనుండి సేకరించాడు?- పార్టీ యిచ్చిన ధనసహాయాన్ని మినహాయించి, తాను స్వంతంగా వెచ్చిస్తున్న మొత్తం ఎంత?

అన్ని ప్రశ్నలకూ సమాధానాలు చెప్పించాలి;- అవి (సమాధానాలు) ఖంగుమని సత్యం ధ్వనించాలి.

పరీక్షలో అభ్యర్థి ఓడిపోతాడు;- ఆగ్రహించడం తప్పదు:- అంతేకాదు, నాయకులను అలా ప్రశ్నించగలిగే గుండెదిటవు ఎవరికీ ఉండదు;- ఒకవేళ అలాంటి మొండి మనిషి ముందుకు వచ్చినా, ప్రజాగ్రహానికి గురి అవుతాడు;- నాయకునిపట్ల జన సమూహం భక్తి ప్రపత్తులముందు మొండి మనిషితోపాటు జీవిత యథార్థాలుకూడా పలాయనం చిత్తగిస్తాయి:- వేదనలెన్ని అనుభవించినా, వ్యక్తి ఆరాధనను విడిచిపెట్టడానికి జనబాహుళ్యం సుముఖంగా లేరు;- మన ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజకీయాలు, వ్యక్తుల చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.

ప్రజలు క్రమంగా జాగరితులవుతున్నారనీ, శుష్క నినాదాలను అంత సులభంగా విశ్వసించడం లేదనీ, రాజకీయ పరిశీలకులు హామీ యిస్తున్నారు:- కొంతవరకూ నిజం;- ఐతే, నిపుణుల అవగాహనలో పెద్దపొరపాటుంది;- ఒక పార్టీపట్ల, లేదా నాయకునిపట్ల, విశ్వాసం కోల్పోయిన ప్రజాబాహుళ్యం, మరొక పార్టీని, వేరొక నాయకుని, ఆరాధిస్తున్నారు.

భ్రాంతి, అంధవిశ్వాసం,- అవి సుస్థిరంగా ఉన్నాయి;- నిన్నటి వరకూ ఒక నాయకుడు దైవసమానుడు;- అతని పార్టీకి చాలా మహిమలున్నాయి;- ఇవాళ మరొకనాయకుడు. ఇంకొక పార్టీ;- భ్రాంతి మాత్రం సమాన ధర్మం:- సిద్ధాంతాల ప్రసక్తిలేదు;- ఆరాధన యథాప్రకారం కొనసాగుతున్నది. ఒక పార్టీని కాదని మరొకపార్టీని వరిస్తున్నారు: తద్వారా అవకాశవాదాన్ని పెంచుతున్నారు.

పరిణతి చెందిన ప్రజాస్వామ్యవ్యవస్థలో. నాయకుల ఆరాధన ఉండదు;- నాయకుల శక్తి సామార్థ్యాలను వోటర్లు తూకంవేస్తారు;- మహానాయకులందరూ ప్రతిభావంతులు;- కాని, అందరి ప్రతిభా ఒకే రకానిది కాదు; నేడు జాతి ఎదుర్కొంటున్న సమస్యలేమిటి?- వాటిని పరిష్కరించగలిగే ప్రతిభావంతులెవరు?- అవి ముఖ్యాంశాలు.

చిన్న ఉదాహరణ:- రెండవ ప్రపంచ సంగ్రామ సమయంలో, బ్రిటిష్ ప్రజలు చర్చిల్ నాయకత్వాన్ని వరించారు;- ఆయన నిజంగా ప్రపంచ మహానాయకుడు;- ప్రజలందరు ఐక్యకంఠంతో ఆయనకు జయజయధ్వానాలు పలికారు;- సర్వాధికారాలనూ దత్తం చేశారు.

యుద్ధం ముగిసింది;- మారుక్షణాన చర్చిల్ పార్టీని పూర్తిగా ఓడించారు;- అతడి నాయకత్వాన్ని తిరస్కరించారు;- ఎందువల్ల? చర్చిల్ యుద్ధనాయకుడు;- పోరాట సమయాలందు దేశానికి నాయకత్వం వహించి, జాతిని ఉత్తేజపరచడంలో అనన్యప్రతిభావంతుడు;- యుద్ధానంతరం దేశ పునర్నిర్మాణానికి ఇంకొకరకం ప్రతిభ కావాలి;- అంచేత చర్చిల్‌ను తోసిరాజని, వేరొక నాయకుడిని ఎన్నుకున్నారు;- బ్రిటిష్‌వారికి తమ నాయకులపట్ల కృతజ్ఞత లేదని మనం అపోహపడతాము;- కృతజ్ఞతా భావానికీ, ఆయా సమయాల్లో అవసరాలననుసరించి, వాటిని ఎదుర్కొనగలిగే భిన్న ప్రతిభావంతుని ఎన్నుకోవడానికీ సంబంధం ఏముంది?

మనదేశంలో రాజకీయ పరిజ్ఞానం వికసించడానికి అవకాశం లేకండా అన్ని పార్టీలవారూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు;- తత్ఫలితంగా ప్రజల మనస్సులో అయోమయం ఏర్పడి, వివిధ రాజకీయపక్షాలను ఆశ్రయిస్తున్నారు;- శ్రీమతి గాంధీ ఒక్కరే దేశాన్ని ప్రగతి పథంలో నడిపించగలరని కొందరి భీషణ విశ్వాసం;- పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైందనీ, ఎన్నటికైనా "నక్సలైటు" లొక్కరే శరణ్యమనీ, కొందరి భ్రాంతి;- దేశాన్ని అరాచకంనుండి కాపాడాలంటే, ప్రతిపక్ష కాంగ్రెస్‌తో కలిసిన "ఐక్యసంఘటన"ను బలపర్చాలని కొన్ని వర్గాలవారి అభిప్రాయం;- రాజకీయ పార్టీలూ, ప్రజలూ,- ముందు ఆలోచన తోచని మానసికస్థితిలో కొట్టుమిట్టాడుతూ,- "కాగల కార్యాన్ని కాలమే పరిష్కరిస్తుంది" అని భావిస్తున్నారు:- ప్రజల స్థితిగతులు నాయకులు ఆలోచించడంలేదు;- అభ్యర్థుల అవకాశవాదాన్ని, నీతిబాహ్యవిధానాలనూ, ప్రజలు గమనిస్తూన్నా, "తప్పదు మరి" అనుకుంటున్నారు.

స్వచ్ఛంద సేవాసంస్థలు రంగంలో దిగి. మంచుతెరల వెనుక యథార్థాలను ప్రజలకు తెలియచేసి, నూతన వాతావరణాన్ని సృష్టించవలసిన సమయమిది;- పోస్టర్లూ, ఉపన్యాసాలూ, వాటికి స్వస్తి చెప్పించాలి:- అలాంటి సంస్థలు ఉన్నాయా?- ఉంటే ముందుకు రావాలి:- ప్రజలు మాటాడాలి, అభ్యర్థులు వినాలి.

కంటోన్మెంటు గుడిసె నివాసుల మహాసభలు నేడు ప్రారంభం

సికింద్రాబాద్, జనవరి 22

కంటోన్మెంటు గుడిసెవాసుల మహాసభలు రేపటినుండి రెండురోజులపాటు ఇక్కడి "మడ్‌పోర్టు"లో జరుగుతాయి.

రేపుసాయంత్రం 6 గంటలకు మహాసభలకు కంటోన్మెంటుబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ బి. వెంకటస్వామి ప్రారంభోత్సవం చేస్తారు

గుడిసెవాసి శ్రీమతి భోటిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశములో బోర్డు సభ్యులు ప్రసంగిస్తారు

26వ తేదీ ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నము ఒంటిగంటవరకు ప్రతినిధుల సమావేశం జరుగుతుంది

సాయంత్రం 6 గంటలకు శ్రీ నవాబ్ మహమూద్‌ఖాన్ అధ్యక్షతన బహిరంగ సభ జరుగుతుంది

ఈ సభతో శ్రీయుతులు బాకరలీమిర్జా, బి నత్యనారాయణరెడ్డి. ప్రభాకర్‌కిశోర్ కొండాలక్ష్మణ్, బద్రీనిరాల్‌పిట్టి, జి. ఎమ్. అంజయ్య. శ్రీమతులు ఈశ్వరీ బాయి, నదాలక్ష్మి ప్రసంగిస్తారు.

వారాసిగూడాలో నేడు బహిరంగసభ

హైదరాబాద్, జనవరి 22

సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా లోక్‌సభకు పోటీచేస్తున్న శ్రీ ఎన్ దశరథ్‌కు మద్దతును ప్రకటించేందుకు వారాసిగూడా సీతాఫల్‌మండిలో రేపు సాయంత్రం 6 గంటలకు బహిరంగసభ జరుగుతుందని యువజన సంక్షేమ అర్గనైజర్, ఈ బహిరంగసభ కన్వీనర్ శ్రీ ఎన్. పి. రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సభకు అధిక సంఖ్యలో హాజరు కావలసినదిగా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.

రైల్వేకార్యాలయాలముందు మార్చి ఆఖరులో ప్రదర్శనలకు నిర్ణయం

పూనా, జనవరి 22 (పి.టి.ఐ)

రైల్వే ఉద్యోగుల కోర్కెలను సమర్థిస్తూ డివిజనల్ హెడ్‌క్వార్టర్స్, జనరల్ మేనేజర్ల కార్యాలయాలముందు మార్చి ఆఖరు వారంలో ప్రదర్శనలు జరుపాలని అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య వార్షిక సదస్సు ఆదేశించింది. వేతన సంఘం సిఫారసు చేసిన కాంట్రాక్టుల సమాయం సరిపోయేదిగా లేదని వేతనాలను సమగ్రంగా సవరించాలని కొన్ని మార్పులను ఈసదస్సు చేసింది. ఆర్థిక కారణాల వల్ల ప్రయివేటు మేనేజిమెంట్ క్రింద ఉన్న ఆరు రైల్వే లైన్లను మూసివేసే పరిస్థితి ఏర్పడిందని వాని నిర్వహణను ప్రభుత్వం చేపట్టాలని కూడా ఈ సదస్సు కోరింది. ఈ సమాఖ్య అధ్యక్షుడిగా పీటర్ ఆల్వారిస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పొరపాటున తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించిన అస్సాం ఫ్లయింగ్ క్లబ్ శిక్షణ విమానం ది-పివేత

గౌహతి, జనవరి 22 (యు.ఎన్.ఐ)

అస్సామ్ ఫ్లయింగ్‌క్లబ్బుకు చెందిన "పుష్పక"అనే శిక్షణ విమానం నిన్న పొరపాటుగా తూర్పు పాకిస్తాన్ గగన తలంలో ప్రవేశించినదనీ పాకిస్తాన్ వైమానికదళ విమానం వెంబడించి, ఢాకాకు మూడువందల కిలోమీటర్ల దూరంలో మైమెన్‌సింగ్ జిల్లాలోని పలియామాటవద్ద "పుష్పక" విమానాన్ని బలవంతంగా క్రిందకు దించివేసినదని నేడిక్కడజారీ చేసిన అధికార ప్రకటనలో చెప్పారు.

"పుష్పక" విమానం రెండు సీట్లు కలిగిన శిక్షణవిమాన. శిక్షణకార్యక్రమంలో భాగంగాని న్న ఆ విమానం ఇక్కడ టోర్‌ఝూర్ విమానాశ్రయంనుండి బయలుదేరిన మూడుగంటల తర్వాత విమానం జాడ తెలియడంలేదని మొదట ప్రకటించారు,

ఆ విమానంలోఉన్న పైలెట్. శిక్షణ పొందుతున్న పైలెట్ ఇద్దరూ క్షేమంగా ఉన్నారనీ, 'విమానానికి నష్టమేమీ వాటిల్లలేదని అధికార ప్రకటన తెలుపుతున్నది.

అస్సామ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు సంప్రదించగా, "పుష్పక" విమానాన్ని వావను చెయ్యడానికి పాక్ దౌత్య ప్రతినిధి అంగీకరించారని కూడా ఆ ప్రకటనలో చెప్పారు.

తెలంగాణా విద్యార్థి సంఘం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 22

హైదరాబాద్‌లోని కళాశాలలు జూనియర్ కాలేజీలు,హైస్కూళ్లకు చెందిన 39 మంది విద్యార్థి సంఘాల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై "తెలంగాణావిద్యార్థి సంఘం" హైదరాబాద్ శాఖను ఏర్పాటు చేసారు.

ఈసంఘానికి అధ్యక్షుడు శ్రీ అలీరజ ఉపాధ్యక్షులు శ్రీయుతులు బహిరూర్ అలీ సి. రాములు. ఎమ్.ఏ రహీమ్ మహమ్మద్ మజూరోద్దీన్ బి,నత్యనారాయణ,షేక్‌ఫరీద్ ప్రధానకార్యదర్శులు శ్రీ ఫహమ్ అన్వర్ శ్రీ మధుసూదన్‌రెడ్డి ప్రభృతులు ఎన్నికైనారు.

అలీరజ్వీ ఖండన

పాతనగర విద్యార్థుల కార్యాచరణ సమితికి కోశాధికారిగా శ్రీ హుస్సేన్ రజ్వీ ఎన్నికైనట్టు వచ్చిన వార్తను శ్రీ రజ్వీ నేడొక ప్రకటనలో ఖండించారు. తాను విద్యార్థి మండలి సభ్యుడునని శ్రీఅలీరజ అధ్యక్షతన గల తెలంగాణా విద్యార్థి సంఘం హైదరాబాద్ శాఖకు కోశాధికారినని శ్రీ రజ్వీ ప్రకటించారు. తాను తెలంగాణా కాంగ్రెస్ బలపరుస్తునట్టు ఆయన ప్రకటించారు.

తనకు పాత నగర విద్యార్థి కార్యాచరణ సమితితో సంబంధంలేదని ఆసమితి ఎన్నికలకు తాను హాజరుకాలేదని ఆయన స్పష్టం చేసారు.

విద్యార్థుల మధ్య ఐక్యతకు వహీద్ విజ్ఞప్తి

తెలంగాణా ఉద్యమాన్ని నిర్మించిన విద్యార్థులు ప్రజానమితి అభ్యర్థిత్వ విజయానికి కాయశక్తులా కృషి చేయాలని సికిందరాబాద్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎ. వహీద్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

విడిపోయిన వర్గాలతో సంబంధాల నేర్పరుచుకుంటూ విద్యార్థులు వీలిపోరాదని ఆయన విజ్ఞప్తి చేసారు.

రేపు శ్రీ సత్యసాయి నగరానికి రాక

హైదరాబాద్, జనవరి 22

సత్యసాయి సేవా సమితి అధ్వర్యాన ఈనెల 24వ తేదీ ఆదివారంనాడు యూనివర్సిటీ రోడ్డుకు సమీపంలోని 'బృందావన్'లో సాయంత్రం 5 గంటలకు శ్రీసత్యసాయి సమక్షంలో భజన కార్యక్రమం జరుగుతుంది.

శ్రీ సత్యసాయి ఆదివారం నాడు విమానంలో బెంగుళూరు నుండి హైదరాబాద్ చేరుకుంటారు.

మల్లికార్జున్‌పై కొండాలక్ష్మణ్ విమర్శ

హైదరాబాద్, జనవరి 22

సిద్దిపేట ఉప ఎన్నికలో శ్రీ కొండా లక్ష్మణ్ అధికార కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని విద్యార్థి ప్రముఖ నాయకుడుగా చెప్పుకుంటున్న శ్రీ మల్లికార్జున్ చేసిన విమర్శ దురుద్దేశంతో కూడినట్టిదని శ్రీ కొండా లక్ష్మణ్ నేడొక ప్రకటనలో తెలియజేసారు.

పత్రికలలో వచ్చిన శ్రీ మల్లికార్జున్ ప్రకటన తనకు విస్మయం కలిగించినదని ఆయన అన్నారు,

సిద్దిపేట ఉప ఎన్నికలో తాను తన విధానాన్ని మాత్రమే వోటర్లకు వ్యక్తపరిచానని, కమ్యూనిస్టు. కాంగ్రెస్ అభ్యర్థులిద్దరికీ వోట్లు వేయకుండా ఉండేందుకు వోటింగులో పాల్గొనరాదని కూడా కొన్ని చోట్ల చెప్పానని శ్రీ లక్ష్మణ్ తెలియజేసారు.

శ్రీమదన్ ప్రజానమితి అభ్యర్థిగా కాక, ప్రత్యేకవాదుల అందరి అభ్యర్థిగా పోటీ చేసేందుకు టి.పి.ఎస్. నాయకత్వాన్ని ఎవరైనా ఒప్పించగలరా అని కూడా తాను సిద్దిపేటలో విద్యార్థుల కార్యకర్తల సమావేశంలో ప్రశ్నించ చేశానని, అట్లా అయిన పక్షంలో తాను శ్రీ మదన్ కోసం ప్రచారం చేయగలనని కూడా అన్నట్టు శ్రీ లక్ష్మణ్ గుర్తుచేశారు

అప్పట్లో నావైఖరిని కొందరు వక్రీకరించలేదనీ, ఒకవేళ వారు అప్పుడు ఒప్పుకొనిఉంటే శ్రీ చెన్నారెడ్డి ప్రధానితో చర్చలకు పోగలిగేవారు కాదనికూడా ఆయన తెలియజేసారు.

అన్సారీకి మద్దతు

తెలంగాణా కాంగ్రెస్ కెప్టెన్ అన్సారీని ఎన్నికలలో అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు అన్వర్ ఉలుమ్ కాలేజి విద్యార్థులు హర్షం వ్యక్తపరిచారు.

శ్రీ అన్సారీకి వారు తమ మద్దతును ప్రకటించారు.

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీని ప్రభుత్వం చేపట్టే విషయంలో త్వరలో నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22

మచిలీపట్నంలోని ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ వ్యవహారాలకు సంబంధించిన నివేదిక కేంద్రానికి అందినది. ఈ కంపెనీని చేపట్టే విషయంలో కూడా త్వరలోనే కేంద్రం నిర్ణయం గైకొనవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ విషయంలో కేంద్ర పారిశ్రామిక కాభివృద్ధి మంత్రిత్వశాఖ నుండి తనకు ఒక లేఖ అందినట్టు ముఖ్యమంత్రి తెలిపారు

జాతీయ పరికరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టరు, మరి కొంత మంది సాంకేతిక నిపుణులతో కూడుకున్న ఉన్నతాధికార బృందం ఈ విషయంలో దర్యాప్తు జరిపి కేంద్రానికి నివేదిక సమర్పించినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

ఆ కంపెనీని స్వాధీనం చేసుకోవలసిందిగా రక్షణ ఉత్పత్తుల మంత్రిత్వశాఖ పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖను కోరినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

నేతాజీ అప్పగింతకు బ్రిటకు నెహ్రూ హామీ ఇచ్చినట్టు ఆరోపణ

బొంబాయి, జనవరి 22 (పి.టి ఐ)

నేతాజీ సుభాస్ చంద్రబోస్ భారత దేశములో ప్రవేశించేవక్షంలో ఆయనపై కేసు పెట్టి, ఆయనను అప్పగించ గలమని, మహాత్మా గాంధీ, జవాహర్‌లాల్ నెహ్రూ, మహమ్మదాలీ జిన్నా, మౌలానా ఆజాద్ అప్పటి బ్రిటిష్‌జడ్జితో ఒప్పందం కుదుర్చుకున్నారని నేతాజీ అంగరక్షకుడు ఉస్మాన్ పటేల్ నేడు షోస్లాకమిషన్‌కు చెప్పారు

మౌలానా ఆజాద్ యీవిషయం ధృవీకరించారని, నెహ్రూకూడా అట్టి ఒప్పందం చేసుకున్నారని, తాను చచ్చిపోయేలోగా ఒక పుస్తకం వ్రాయగలనని దాంట్లో ఈ ఒప్పందాన్ని గూర్చి ప్రస్తావించగలనని శ్రీ ఆజాద్ తనకు చెప్పినట్టు శ్రీ పటేల్ చెప్పారు నేను అయనఇంటినుండి బయటకు వచ్చినతరువాత ఈవిషయాన్నిగూర్చి ఎవరితోను ప్రస్తావించలేదు. షోస్లా కమిషన్ దర్యాప్తు జరుపుతున్నదని తెలిసినప్పుడు స్వచ్ఛందంగా నేనే "ధర్మయుగ్" పత్రికకు యీ విషయం చెప్పాను అని శ్రీ పటేల్ చెప్పారు.

శ్రీ పటేల్ సాక్ష్యమిస్తున్నప్పుడు ఆయన కళ్ళవెంట అశ్రువులు జలజలా రాలాయి, 1945 అక్టోబర్ 18వ తేదీన తనను అరెస్టు చేసినప్పుడు తన నుండి స్వాధీనం చేసుకున్న 21600 డాలర్ల సొమ్ము తనదేనని తప్పుగా చెబుతూ తానచేత నెహ్రూ తప్పుగా దరఖాస్తు చేయించారని నిజానికి యీ సొమ్ము నేతాజిదేనని, ఐ.ఎన్.ఎ. సిబ్బందికి ఆహారధాన్యాల కొనుగోలుకై ఉద్దేశించిన సొమ్మని శ్రీ పటేల్ చెప్పారు.

నేతాజీ అంతర్ధానం కావడానికి సంబంధించిన విషయాలను తానెవ్వరికీ చెప్పలేదని, దేశానికి అప్పటికి స్వాతంత్ర్యం లభించకపోవడమే అందుకు కారణమని కూడా ఆయన చెప్పారు.

షానవాజ్‌ఖాన్ కమిటీముందు తనను సాక్ష్యం ఇవ్వనీయలేదని కూడా శ్రీ పటేల్ చెప్పారు.

సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ సిబ్బంది సంఘం అధ్యక్ష పదవిపై స్టే తొలగింపు

హైదరాబాద్, జనవరి 22

సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ సిబ్బంది సంఘం అధ్యక్ష పదవికి శ్రీ కొండారెడ్డి లోగడ తెచ్చిన స్టేను హైకోర్టు జస్టిస్ శ్రీ లక్ష్మయ్య నేడు తొలగించినట్టు సిబ్బంది సంఘం కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేసారు.

స్టే తొలగిపోవడంతో శ్రీ జి. వెంకటస్వామి సంఘం అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

విద్యార్థి మండలికి నగర హైస్కూళ్ల జూనియర్ కాలేజీ విద్యార్థుల మద్దతు

హైదరాబాద్ జనవరి 22

శ్రీ సి. బి. నూరదాస్‌రెడ్డి కన్వీనర్‌గా గల "తెలంగాణా విద్యార్థి మండలికి" మద్దతును ప్రకటిస్తూ జంటనగరాల హైస్కూళ్లు, జూనియర్ కాలేజీలకు చెందిన విద్యార్థులు నేడొక సమావేశంలో నిర్ణయించినట్టు విద్యార్థిమండలి అధికార్త్రకమిటీ సభ్యుడు శ్రీ జె కమలా మనోహర్ ఒక ప్రకటనలో తెలియజేసారు

24న నరోజినీదేవి హాలులో జరిగే విద్యార్థుల సమావేశానికి హాజరుకావలసినదని హైస్కూళ్ల, జూనియర్ కాలేజీల నుండి ప్రతినిధులు హాజరుకావాలని ఈ సమావేశంలో విజ్ఞప్తి చేసారు.

మహబూబ్‌నగర్ బౌట్ పేషెంట్ వార్డు

మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, జనవరి 22

మహబూబ్‌నగర్‌లోని ఆస్పత్రిని నూతన భవనంలో మార్చిన తర్వాత. పూర్వపు భవనంలో బౌట్ పేషెంట్ విభాగాన్ని ఉంచాలని మహబూబ్‌నగర్ మునిసిపల్ కౌన్సిల్ ఈ నెల 20వ తేదీ నాడు సమావేశమై ప్రభుత్వాన్ని కోరినది మహబూబ్‌నగర్‌వంటి పెద్ద పట్టణంలో ఇటువంటి అదనపు సౌకర్యం చాలా అవసరమని కౌన్సిల్ భావించినది

వేములవాడ సమితి ఉపాధ్యాయ సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జనవరి 22

వేములవాడ పంచాయితీ సమితి ఉపాధ్యాయసంఘ ఎన్నికలు జనవరి10వతేదీన జరిగినవి.

దిగువవారు ఎన్నికయ్యారు

అధ్యక్షుడు: శ్రీయస్ నరసయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ టి ఆనందం, కార్యదర్శి: శ్రీ వి దేవరెడ్డి సహాయకార్యదర్శి: శ్రీ కె రాజారెడ్డి; కోశాధికారి: శ్రీ వి అంజయ్య ఆర్థిక సంఘ సభ్యులు: శ్రీ యు తులు ఎన్ రామారావ్. వి వైకుంఠం,

జనవాక్యం

ముకరంజా ఇన్‌స్టిట్యూట్

ఆర్యా!

కీర్తిశేషులైన నైజాంనవాబు వారసులైన మీర్‌బర్కత్‌అలీఖాన్‌గారు ముస్లీముల విద్యాభివృద్ధి నిమిత్తమై 10 లక్షల నిధితో 60 లక్షల విలువగల పురానీ హవేలీలో మొకరంజా ఇన్స్టిట్యూట్‌ను నెలకొల్పుతున్నట్లుగా ప్రకటించారు.కాని అనిధి యావత్తు ముసల్మానులకు మాత్రమే వినియోగించదలచుట విచారకరము. ప్రాచీన హైదరాబాదులోని అధిక సంఖ్యాక ప్రజల నోళ్ళుకొట్టి వాళ్ళ ప్రగతిని నిరోధించి సంపాదించిన డబ్బుకు వారసులైన వీరు. ఈ నాటికైనా అధిక సంఖ్యాక ప్రజలను దృష్టియందుంచుకొని వారికి సైతము ఈ నిధియొక్క, ఈ సంస్థయొక్క లాభాలు దక్కేట్లుగా చూస్తే ఈ మతాతీత దేశంలో అదెంతో మంచికార్యంగా భావింపబడుతుంది. నిజానికి ముసల్మానుల కన్న హిందువులే విద్య ఉద్యోగ రంగాలలో వెనుకబడిన వారు ఇట్టి పాక్షికమైన స్వార్థపూరితమైన కార్యకలాపాలనీ మాత్రమే రాజ్యాలు గతించిన యీరోజులు భారత ప్రజలిస్తున్న రాజభరణాలను విని యోగించడం వల్లనే అది స్వల్ప దనమేదైనా దేశంలో "పిళ్ళకా దబ్బివవడు"- అనే భావం తలయెత్తినది—పాకినది. ఈ మాజీ సంస్థానాధీశులు ఇప్పటికైనా ప్రజలలో ఏర్పడిన వ్యతిరేక అభిప్రాయములను తుడిచివేయుటకై మొత్తము సమాజానికి ఇటువంటి సంస్థల (మొకరంజా ఇన్స్టిట్యూట్ వంటివి) మేళ్ళు, లాభాలు దక్కేటట్టు చూడవలసిన బాధ్యతఉన్నది.

జి. నరసింహమూర్తి

సిద్దిపేట

* * *

దూద్‌బావులీలో పోస్టాఫీసుకై విజ్ఞప్తి

ఆర్యా!

నగరం పాతబస్తీ దూద్‌బావులీలో పోస్టాఫీసు లేనందువల మనియార్డరు చెయ్యడానికి, కార్డు మొదలైనవి కొనుగోలు చేయడానికి జాబిలీ పోస్టాఫీసుకు వెళ్ళవలసి వస్తున్నది. ఈ ప్రాంతంలో బ్రాంచి పోస్టాఫీసు ఏర్పాటు చేసినట్లయితే పేదలకు, ఉండాబజార్, పాతాల ప్రజలకు కూడా సౌకర్యంగా ఉంటుంది.

తంతి తపాలాశాఖ వారు. ఈవిషయం పరిశీలించి దూద్‌బావులీ బస్తీలో బ్రాంచి పోస్టాఫీసు ఏర్పాటు చేయాలని తెలుపుతున్నాము

దూద్‌బావులీ

మాచర్ల హరికృష్ణ
మాచర్ల రవీంద్రకుమార్
తదితరులు

* * *

సంగారెడ్డిలో మార్కెట్ ఆవశ్యకత

ఆర్యా!

మెదక్‌జిల్లా సంగారెడ్డి గ్రామంలో 50 వేల జనాభా ఉన్నది ఇక్కడ కూరగాయల వ్యాపారస్తులు ముఖ్యమైన వీధుల కిరువైపుల కూర్చుని అమ్ముతుంటారు. ఈ విధంగా అమ్మడం ఎల్లప్రయాణికులకు, గ్రామస్తులకు కూరగాయలు కొనుగోలు వారికి. చాలా కష్టం కలుగుతున్నది.

మరియు కూరగాయల అమ్మకం జరిగే వీధుల ప్రక్కనే మురికి కాలువలు ఉండడం వల్ల కూరగాయలు కొనువారికి చాలా అసహ్యముగా ఉన్నది

గ్రామాధికారులు వెంటనే కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటుచేసి సంగారెడ్డి గ్రామ ప్రజల అసౌకర్యం తొలగించాలని మనవి చేస్తున్నాము

సంగారెడ్డి

మహ్మద్ ఉస్మాన్‌అలీ
మహ్మద్ అజీమొద్దీన్

* * *

ఆదిలాబాదులో ఉపాధ్యాయుల దుస్థితి

ఆర్యా!

ఉపాధ్యాయులు లోగడ సమ్మె చేసిన ఫలితంగా వారి జీతాలు పెంచి ఉన్నారు. కానీ అదిలాబాదు జిల్లాలోని అనేక మంది ఉపాధ్యాయులు పాత స్కేళ్ళతో పని చేస్తున్నారు. వారికి జిల్లా పరిషత్ వారు ఇంతవరకు క్రొత్త స్కేళ్ళు అమలుపరచకపోగా సమ్మెచేసిన 14 రోజుల జీతము కూడా ఇంతవరకు మంజూరు చేయలేదు బకాయిలు మంజూరు చేసినా మాకు కొన్ని అవసరములు తీరేవి, ఒక్కొక్కస్కూలులో ఇద్దరు ముగ్గురికి మాత్రమే పిక్సివేషన్ మంజూరు చే

క్రీడాభూమి

అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్‌లో ఐదు వికెట్లకు బొంబాయి 139 పరుగులు

విశాఖపట్టణం, జనవరి 22 (పి.టి.ఐ)

వాల్తేరులో జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయ అఖిలభారత క్రికెట్ పోటీ పైనల్స్‌లో నేడు మూడవ రోజున ఆట ముగిసే సమయానికి మద్రాసుజట్టు మంచి స్కోరు సంపాదించుకొని హోల్డ్ రు బొంబాయి జట్టుతో ధీటైనదానికి బలమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

విజయం పొందడానికి ఇంకా 256 పరుగులు చేయవలసివున్న బొంబాయి జట్టు నేడు ఆట ముగిసే సమయానికి ఐదు వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసినది అంతకుముందు రెండవ ఇన్నింగ్స్‌లో మద్రాసుజట్టు 299 పరుగులుచేసి అంతా అవుటాయ్యారు. లంచ్ సమయానికి 3 వికెట్లకు 221 పరుగులు సాధించిన మద్రాసు జట్టు టి సమయానికి 299 పరుగులుచేసి అవుటయ్యారు. 14 పోర్టుచేసి లెఫ్టహాండర్ శివరామకృష్ణదులే 25(వ నిమిషానికికల్లా సెంచరీ పూర్తిచేశాడు 112 పరుగులమీద పడిపోకముందు అతను మరో రెండు పోర్టు చేశారు. నేడు ఉదయం మద్రాసు జట్టు బాటింగ్ చాలా మెల్లగా సాగినది. బొంబాయి స్పిన్నర్లు ముల్‌హేల్కర్, వాగొల్ చేతుల్లో మద్రాసు వికెట్లు త్వరత్వరగా పడిపోయాయి

మళ్లీ ఆదివారంనాడు ఆట కొనసాగుతుంది. గెలువునకు బొంబాయికిఇంకా 217 పరుగులు కావలసివున్నది.

స్కోరు వివరాలు: మద్రాసు మొదటి ఇన్నింగ్సు 288, బొంబాయి మొదటి ఇన్నింగ్స్ 182, మద్రాసు రెండవ ఇన్నింగ్స్-299. బొంబాయి రెండవ ఇన్నింగ్స్ ప్రారంభమై ఐదువికెట్లకు 139 పరుగులు చేశారు.

మెల్‌బోర్న్ టెస్టు:

మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్లకు 493 పరుగులు

మెల్‌బోర్న్, జనవరి 22 (రాయిటర్)

ఇక్కడ ఇంగ్లాండు - ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న ఐదవ టెస్టు క్రికెట్ పోటీలలో రెండవ రోజున ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండుజట్టు 28 పరుగులు చేసినది. ఒక్క వికెటు కూడా పతనం కాలేదు. అంతకు ముందు ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 493 పరుగులు చేసి డిక్లేర్ చేశారు.

క్రికెట్ క్రీడాకారులకు సుల్తాన్ బజార్ హెన్కూలు మాజీవిద్యార్థుల సన్మానం

హైదరాబాద్, జనవరి 22 (పి.టి.ఐ)

వెస్టుఇండీస్‌లో పర్యటించే భారత క్రికెట్ బృందంలో క్రీడాకారులుగా ఎన్నికైనందుకు సుల్తాన్‌బజార్ ఉన్నత పాఠశాల మాజీ విద్యార్థులైన వి. కృష్ణమూర్తి, డి. గోవిందరాజులను అభినందించడానికై నేడు ఆ పాఠశాల మాజీ విద్యార్థుల సంఘం అభినందన సభను ఏర్పాటు చేసినది

విద్యాశాఖ డైరెక్టరు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆ పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు శ్రీ వెంకటేశ్వరరావు క్రీడాకారులకు స్వాగతం పలికారు. హైదరాబాద్‌కు చెందిన జయసింహా, అబిద్ అలీల, జయంతీలాల్ కూడా సన్మానాన్ని పొందారు. క్రీడాకారుల పక్షాన జయసింహా సన్మానానికి కృతజ్ఞతలు తెలిపాక. శ్రీ దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

బండోద్కర్ గోల్డుట్రాఫీ ఫుట్‌బాల్ పోటీలో ఏ. ఓ. సి. తొలివిజయం

పానాజి, జనవరి 22 (పి.టి.ఐ.)

ఇక్కడ జరుగుతున్న దయానంద్ బండోద్కర్ గోల్డ్‌ట్రాఫీఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో మొదటి రౌండులోనే సికింద్రాబాద్‌కు చెందిన ఆర్మీ ఆర్డినెన్సు కాప్స్ (ఏ. ఓ. సి.) జట్టు స్థానికులైన పన్వేల్ స్పోర్ట్సుక్లబ్‌జట్టును ఓడించినది.

ఏ. ఓ. సి. జట్టు మూడుగోల్సుచెయ్యగా పన్వేలుజట్టు రెండు గోల్సుమాత్రమే చేయగలిగినది.

స్థానాల పంపిణీపై డి. ఎమ్. కె. వైఖరిలో మార్పు

తమిళనాడు అధికార కాంగ్రెస్ నాయకుని ఆరోపణ

మద్రాస్, జనవరి 22 (యు.ఎన్.ఐ.)

తమిళనాడులో పన్నెండు లోక్ సభ స్థానాలను అధికార కాంగ్రెస్‌కు ఇవ్వగలమని ప్రధాని ఇందిరా గాంధీకి హామీ ఇచ్చిన ఇప్పుడు మళ్ళీ డి. ఎమ్. కె. తన వైఖరి మార్చుకుంటున్నదని తమిళనాడు అధికార కాంగ్రెసు అధ్యక్షుడు నేడు ఆరోపించారు

లోక్‌సభ స్థానాల పంపిణీపై డి. ఎమ్. కె. తో జరుపుతున్న చర్చలలో, పతిష్ఠంభన నెలకొనడంవల్ల ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించడానికై అధికార కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశం జరిపిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విధంగా ఆరోపించారు.

నేటి సమావేశంలో చర్చ ఇంకా పూర్తి కాలేదు. ఆహ్వానిస్తే ముఖ్యకర్చలు జరపడానికి సిద్ధమేనని ఆయన చెప్పారు.

ఉభయ పార్టీలమధ్య సైద్ధాంతిక విభేదాలు లేవనీ, లోగడ చేసిన వాగ్దానంనుండి డి ఎమ్. కె. వెనుకకుపోవడంవల్ల తమకు బాధ కలిగి నిన్నటి సమావేశం నుండి బయటకు వచ్చివేసామని ఆయనచెప్పారు.

పార్లమెంటరీ స్థానాలలో ఎక్కువ స్థానాలను తమకు కేటాయిస్తే అసెంబ్లీ సీటాలు ఇవ్వకపోయినా బాధలేదనికూడా శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారని, దానిని పరిశీలించడానికై కరుణానిధి హామీ ఇచ్చారనీ ఆయన చెప్పారు.

